batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

3 నవంబర్ 2026
మంగళవారం

తాజా వార్తల సద్దిమూట



2 లో

హైదరాబాద్‌లో అమిత్ షా

మహా పాదయాత్ర

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా హైదరాబాద్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ మహా పాద యాత్ర నిర్వహించారు. బషీర్‌బాగ్ నుంచి మొజంజాహీ మార్కెట్ వరకు సాగిన ఈ పాద యాత్ర ముగింపు సభలో అమిత్ షా ప్రసంగించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో తొలగించిన ఓట్లలో మూడు కోట్లు అక్రమ వలసదా రులవేనని ఆరోపించారు. వారంతా బంగ్లాదేశ్ చొరబా టుదారులని పేర్కొంటూ, ఒక్కరికీ ఓటు హక్కు దక్కనివ్వ బోమని స్పష్టం చేశారు.ఎస్ఐఆర్‌లో పది కోట్ల ఓట్లు మరణించినవారు, చిరునామాలు మారినవారు, రెండు చోట్ల నమోదైనవారికి సంబంధించినవని వివరించారు. ఎస్ఐఆర్ వల్లే బీజేపీ గెలుస్తోందన్న కాంగ్రెస్ ఆరోప ణలను ఖండించారు. 2014, 2019 ఎన్నికల్లో ఎస్ఐ ఆర్ లేకుండానే విజయం సాధించామని గుర్తుచేశారు. 2024 తర్వాత మహారాష్ట్ర, హరియాణా, ఢిల్లీ, బిహార్, అసోం ఎన్నికల్లోనూ గెలిచామని తెలిపారు.

– వెబ్ డెస్క్ , బతుకమ్మ

రాజ్యాధికారం కోసం
అణగారిన వర్గాల ఐక్యత

ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ చైర్మన్ విశారాధన్ మహారాజ్

2 లో



తెలంగాణ లో అత్యధికంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ లు ఏకమైతే రాజ్యధికారం సాధించచ్చని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జేఏసీ చైర్మన్, మాదిగ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు విశారాధన్ మహారాజ్ అన్నారు. ఆదివారం రాత్రి నిజామాబాద్ నగరం లో మాదిగ మహారాజుల శోభ యాత్ర జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయినా విశారాధన్ మహారాజ్ మాట్లాడుతూ ఒకప్పుడు జంబూద్వీపం ను ఏలింది మాదిగలు అన్నారు.

– నిజామాబాద్, బతుకమ్మ

నిజామాబాద్ రూరల్‌కు
సాగునీటి సదుపాయం

బీజేపీ ఆధ్వర్యంలో పాదయాత్ర

2 లో



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని జక్రాన్ పల్లి, అర్గుల్, నారాయణపేట లక్ష్మాపూర్ మునిపల్లి, గ్రామాల నుండి గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ వరకు సోమవారం నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు దినేష్ కులాచారి పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్ కులాచారి మాట్లాడుతూ ఈ ఆరు గ్రామాలకు వ్యవసాయ భూమికి లిఫ్ట్ ఇరిగేషన్ నుండి సాగునీరు అందిస్తానని చెప్పిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఒక్క ఎకరా కూడా సాగునీరు అందించలేని అసమర్థత ఎమ్మెల్యే అని, అభివృద్ధి చెయ్యమని ప్రజలు ఓట్లేస్తే హైదరాబాదులో దాచుకున్నాడని విమర్శించారు.

– నిజామాబాద్ రూరల్, బతుకమ్మ

నిజామాబాద్ రూరల్‌కు సాగునీటి సదుపాయం



ఈరోజు నిజామాబాద్ రూరల్ ప్రాంతంలో సాగునీరు అందించాలని అనేక ఉద్యమాలు బిజెపి పార్టీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే నిజామాబాద్ రూరల్ ప్రాంతానికి తప్పకుండా సాగునీరు అందిస్తానని చెప్పి మాట తప్పడం జరిగిందన్నారు. మూడు నెలల్లో ఉగాది వరకు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయకుండా సాగునీరు గ్రామాలకు ఇవ్వకుంటే మండలంలోని మునిపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున రైతులతోని నిరాహార దీక్ష చేపడతామని దినేష్ కులాచారి ఎమ్మెల్యే పై ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే కు కమిషన్లు మోరం,ఇసుక,ఇటుక బట్టీలు దగ్గర కమిషన్లు తీసుకోవడం తప్ప అభివృద్ధి చేయాలనే ధ్యాస లేదు ఒక డాక్టర్ వృత్తిలో ఉండి నిజామాబాద్ రూరల్ ప్రాంతానికి సేవ చేస్తాడని ప్రజలందరూ నమ్మి ఓటు వేస్తే విలాసవంతమైన జీవితం గడుపుతూ హైదరాబాదులో ఉంటున్నాడని ఆరోపించారు. కనీసం నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా అభివృద్ధి పనులను విషయంలో పూర్తి వైఫల్యం చెందాడని, వారి యొక్క పార్టీ పదవులను అమ్ముకుంటూ ఆస్తులు పెంచుకుంటున్నారన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఏదైతే అక్రమాలు చేశాడో అదే దారిలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి కూడా పని చేస్తున్నాడన్నారు.కావున తప్పకుండా రూరల్ ప్రజలు రైతులు మహిళలు యువత తప్పకుండా ఎమ్మెల్యేను బొంద పెట్టడం ఖాయమని దినేష్ ధ్వజమెత్తారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే గుత్ప ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి ఈ ఆరు గ్రామాలకు సాగునీరు అందించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ బిజెపి ఎంపీ అరవింద్ ధర్మపురి అనేక అభివృద్ధి పనులు రైల్వే పనులు కావచ్చు ఆర్ యూబీ, ఆర్ వోబీ పనులు కావచ్చు, నవోదయ పాఠశాల పనులు కావచ్చు నేషనల్ రోడ్ అథారిటీ ఫ్లైఓవర్ లు, రోడ్లు కావచ్చు బ్రిడ్జిలు నిర్మాణం కావచ్చు అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేలకోట్లతో కేంద్ర నిధులతోని ఒక దిక్కు అభివృద్ధి చేస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడున్న ఎమ్మెల్యేలు అవినీతి చేస్తూ డబ్బులు సంపాదించుకుంటున్నారన్నారు. తప్పకుండా భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ రూరల్ నే కాదు తెలంగాణలో కాషా జెండా ఎగరం ఖాయమని, ఈ రాష్ట్రంలో బిజెపి జండా ఎగరడం పక్కా అని దినేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రవంతి రెడ్డి, మున్సిపల్ ఫోర్ లీడర్ ప్రమోద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్దె భూమన్న,మాజీ ఎంపీపీ అనంతరెడ్డి,తిరుపతిరెడ్డి,వంశీ గౌడ్ మండల అధ్యక్షుడు ప్రసాద్, కొప్పు రాజేందర్,శ్రీనివాస్ గౌడ్,నాయుడు రాజన్న,పద్మా రెడ్డి,ఆమందు విజయ్, జక్రాన్ పల్లి కార్యకర్తలు, నాయకులు, రైతులు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గడువు పొడగించాలి

నామినేషన్లు వేసే వరకు ఓటరు నమోదుకు అవకాశం కల్పించాలి

తెలంగాణ సీఈఓను కోరిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవిత

తమ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ , బతుకమ్మ : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గడువు పొడగించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ బీఆర్ కేఆర్ భవన్ లో తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డితో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు గడువు పొడగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు గడువు ఈనెల 6వ తేదీతో ముగుస్తుందని.. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి నామినేషన్ల ప్రక్రియ కొనసాగే వరకు ఓటరు నమోదుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీఈవో సమావేశం అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఈ నెల 21 వరకు కొనసాగుతుందని, గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుకు ఈనెల 6వ తేదీతో గడువు ముగిసి పోతుందని పేర్కొనడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు గడువు పొడగించాలని తమ సూచనకు సీఈవో



అంగీకరించారని తెలిపారు. తమ లాంటి కొత్త పార్టీలకు తమ ఎజెండాను చెప్పుకోవడానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు మంచి అవకాశమన్నారు. రాష్ట్రంలోని మూడింట రెండో వంతు ప్రాంతంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొన్నదని చెప్పారు. జెన్ జీలు, గ్రాడ్యుయేట్లు ఈ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రక్రియ చేపడుతుండటం.. పోటీ చేసే అభ్యర్థులకు తలకు మించిన భారంగా మారుతుందని.. ఈ ప్రక్రియ మార్పు తీసుకురావాలని ఎన్నికల కమిషన్ ను కోరుతామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్ద విద్యా సంస్థల యజమానులు పోటీకి దిగుతుండటం.. వారి విద్యాసంస్థల్లోనే పెద్ద ఎత్తున ఓటరు నమోదు చేస్తుండటంతో ఎన్నికలు ఏకపక్షంగా జరుగుతున్నా యని.. వీటిపైనా ఎన్నికల కమిషన్ దృష్టి సారించా ల్సిన అవసరం ఉందన్నారు.

పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సహకరించండి

తెలంగాణ రక్షణ సేన, రిజిస్ట్రేషన్ ప్రక్రియ కేంద్ర ఎన్నికల సంఘం వద్ద పెండింగ్ లో ఉందని, ఈ విషయంలో తమకు సహకరించాలని సీఈవోను కోరామని కవిత చెప్పారు. రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షాలకు ధీటుగా తమ ప్రజా సమస్యలపై పోరాడుతున్న తీరును నివేదిక రూపంలో కేంద్ర ఎన్నికల సంఘానికి అందించాలని సీఈవోను కోరామన్నారు. కొత్తగా పార్టీ ఏర్పాటు చేసినప్పటికీ అన్ని విభాగాల కమిటీలు ఏర్పాటు చేశామని, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ కార్యాకలాపాలు నిర్వహిస్తున్న విషయాన్ని సీఈవో దృష్టికి తీసుకెళ్లామని అన్నారు.

హైదరాబాద్‌లో అమిత్ షా మహా పాదయాత్ర

ఈవీఎంలపై కాంగ్రెస్ విమర్శలను ప్రస్తావిస్తూ తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎలా ఏర్పడిందని ప్రశ్నించారు. ఎస్ఐఆర్‌పై పార్లమెంటులో చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ అమలవుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను విస్మరించిందని ఆరోపించారు. మోదీ పాలనలో పావలా కుంభకోణం కూడా జరగలేదని పేర్కొన్నారు. 2029 డిసెంబరు 31లోగా దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యమని ప్రకటించారు. తెలంగాణలో భారీ మెజారిటీతో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. పాదయాత్ర విజయవంతమైందని రాంచందర్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న ప్రచారాన్ని కార్యకర్తలు క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం అమిత్ షాను సినీ నటుడు చిరంజీవి, ఆయన తనయుడు రాంచరణ్, మైహోం అధినేత రామేశ్వరరావు, గ్రీన్‌కో సంస్థకు చెందిన అనిల్ కలిశారు.

రాజ్యాధికారం కోసం

అణగారిన వర్గాల ఐక్యత

ఆనాడు కుట్రలు చేసి మాదిగలను యుద్ధం లో ఓడించి బానిసలు గా అంటారని వారీగా మార్చారు అన్నారు. ఇది చరిత్ర చెప్పిన సత్యం అన్నారు.

ఎస్సీ, ఎస్టీ, జీసీ జేఏసీ చైర్మన్ విశారాధన్ మహారాజ్

మాదిగలు రాజ్యాధికారం దిశగా అంబేద్కర్, ఫూలే, కాన్షిరాం ఆలోచన విధానం తో కృషి చేయాలి అన్నారు. రాష్ట్రం లో మాదిగ ల జనాభా 12 శాతం ఉండగా 10 శాతం గా చూపి అన్యాయం చేసారు ఆరోపించారు. దేశం లో మాదిగలు, వారి ఉపకులాలలు 26 కోట్లు అని సంత్ కబీర్ దాస్, సంత్ రవి దాస్, గురు నానాక్ ఆలోచనలు అయినా అంత సమానం అనే ఆశయం సాధనకు కృషి చేద్దాం అని పిలుపు ను ఇచ్చారు. అట్టడుగు వర్గాలకు రాజ్యాంగం ఓటు హక్కు అనే ఆయుధం ఇచ్చిందని దాని ద్వారా సంక్రమించిన హక్కు లతో రాజ్యాధికారం సాధిద్దాం అని విశారాధన్ మహారాజ్ పిలుపు ను ఇచ్చారు.



అట్టహాసంగా మాదిగ ల శోభ యాత్ర

మాదిగ మహారాజ్ ల శోభ యాత్ర నగరం లో అట్ట హాసంగా జరిగింది. నగరం లో బోర్గం నుంచి వినాయక నగర్, ఫూలాంగ్, ప్రగతి నగర్, కోర్ట్ చౌరస్తా మీదుగా ధర్నా చౌక్ వరకు సాగింది. సంత్ రవిధాస్, సంత్ కబీర్ ల ఫోటోలను రథం లపై ఊరేగించారు. మాదిగ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు విశారాధన్ మహారాజ్ రాజ్యాంగం ను చేత ధరించి శోభ యాత్రలో పాల్గొన్నారు. దప్పుల దరువులు, కోలాటం మధ్య శోభ యాత్ర జరిగింది. ఈ శోభ యాత్రలో రాష్ట్ర కార్యదర్శి సంతోష్, ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రావు, జిల్లా అధ్యక్షులు సరికేలా రమేష్, సుమన్ , మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన స్థలాన్ని అధికారులు రిజిస్ట్రేషన్ చేయడం లేదు

ప్రజావాణిలో బాధితుడు ఉచ్చేవార్ రాజు ఫిర్యాదు

మద్నూర్, బతుకమ్మ : మండలంలోని సుల్తాన్ పేట్ చౌరస్తాలో 242 గజాల స్థలాన్ని కొనుగోలు చేసినా యజమాని, గ్రామ పంచాయతీ అధికారులు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం లేదని సుల్తాన్ పేట్ గ్రామానికి చెందిన ఉచ్చేవార్ రాజు సోమవారం మద్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం నా పేరు మీద సుల్తాన్ పేట్ చౌరస్తాలో పోచన్న అనే వ్యక్తి వద్ద అప్పట్లో గ్రామపంచాయతీ ఇచ్చినటువంటి 56/2024/ 296 టిఫిన్ సీరియల్ నెంబర్ లో 242 గజాల స్థలం కొనుగోలు చేశాను. అప్పటి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ స్థలానికి ఇంటి నంబర్ 3-1 కేటాయించారు. ఆ నంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ కు వెళితే హద్దులు, ఇంటి నంబర్ సరైనది కాదని చెప్పి రిజిస్ట్రేషన్ నిలిచిపోయింది. ఇదే సమయంలో పాత కార్యదర్శి రిటైర్మెంట్ అయి కొత్త కార్యదర్శి వచ్చారు. కొత్త కార్యదర్శిని సంప్రదించగా బాధ్యతలు ఇప్పుడే తీసుకున్నానని, కొంత సమయం కావాలని చెప్పారు. కొంతకాలం తర్వాత స్థల యజమాని పోచన్న వెళ్లి కార్యదర్శిని కలిసి నూతన ఇంటి నంబర్ తీసుకున్నాడు. ఆ ఇంటి నెంబర్ ఇచ్చే ముందు కూడా



మేము కొనుగోలు చేశామని చూసినప్పటికీ తమకు సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే స్థలానికి మంచి రేటు రావడమో లేక మరేదో కారణమో తెలియదు కానీ ఇప్పుడు రిజిస్ట్రేషన్ కు సహకరించడం లేదని బాధితుడు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై న్యాయవాదిని సంప్రదించి లీగల్ నోటీసులు పంపినా స్థల యజమాని, గ్రామ సర్పంచ్, కార్యదర్శి నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదని తెలిపారు. తన వద్ద స్థల కొనుగోలుకు సంబంధించిన పూర్తి ఆధారాలు, సాక్షులు,ఉన్నాయని చెప్పారు. ఈ విషయంలో మండల స్థాయి అధికారులు స్పందించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దృష్టికి తీసుకెళ్తానని బాధితుడు ఉచ్చేవార్ రాజు తెలిపారు.

బెస్ట్ అవైలబుల్ స్కీంలో ప్రైవేటు విద్యాసంస్థల అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీం అమలులో జరుగుతున్న అక్రమాలు, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న విషయంపై ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ సురేష్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ?నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కర్క గణేష్, ప్రధాన కార్యదర్శి ఎల్. అనిల్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రైవేటు విద్యాసంస్థల్లో వసతితో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో బెస్ట్ అవైలబుల్ స్కీంను ప్రవేశపెట్టిందని, అయితే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యాన్ని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయని విమర్శించారు. 2020-21 విద్యాసంవత్సరం నుంచి ప్రస్తుత విద్యాసంవత్సరం వరకు ప్రభుత్వం సంబంధిత శాఖల ద్వారా ప్రైవేటు విద్యాసంస్థలకు విద్యార్థుల ఫీజుల నిధులను విడుదల చేసినప్పటికీ, తమకు ప్రభుత్వం నుంచి నిధులు అందలేదని చెప్పి



విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద ప్రతి సంవత్సరం అదనంగా ఫీజులు వసూలు చేశారని తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన తర్వాత తల్లిదండ్రులు చెల్లించిన డబ్బులను తిరిగి ఇస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతం ఆ డబ్బులను తిరిగి ఇవ్వకుండా యాజమాన్యాలు కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా నిజామాబాద్ నగరంలోని విజ్ఞాన్ హైస్కూల్ యాజమాన్యం బెస్ట్ అవైలబుల్ స్కీంలో చదువుతున్న అనేకమంది విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కో విద్యార్థికి సుమారు రూ. 30 వేల నుంచి రూ.32 వేల వరకు అదనంగా వసూలు చేసిందని, ప్రభుత్వం నుంచి ఫీజుల నిధులు యాజమాన్యం ఖాతాలో జమ అయినప్పటికీ తల్లిదండ్రులకు డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని పేర్కొన్నారు.అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కీంలో చదువుతున్న విద్యార్థులకు హాస్టళ్లలో సరైన వసతులు కల్పించకుండా, నాణ్యమైన భోజనం అందించకుండా కొన్ని విద్యాసంస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి కల్పించాల్సిన పథకాన్ని ప్రైవేటు యాజమాన్యాలు ఆదాయ వనరుగా మార్చుకోవడం దుర్మార్గమని విమర్శించారు.జిల్లా అధికారులు వెంటనే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం అమలవుతున్న అన్ని విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, హాస్టల్ వసతులు, భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రుల నుంచి అక్రమంగా వసూలు చేసిన అదనపు ఫీజులను వెంటనే తిరిగి ఇప్పించాలని, ప్రభుత్వ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాసిర్,సహాయ కార్యదర్శి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

నీటి వృథాను అరికట్టాలి

భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి

మున్సిపల్ కమీషనర్ గోవు గంగాధర్

బాన్సువాడ, బతుకమ్మ : ఎల్ నినో ప్రభావం వల్ల రానున్న రోజుల్లో తాగునీటి కొరత తలెత్తకుండా ప్రజలు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని బాన్సువాడ పురపాలక సంఘం సూచించింది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ గోవు గంగాధర్ ప్రజలకు పలు సూచనలు జారీ చేశారు. తాగునీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించాలని, ఇంటి కుళాయిలు, పైపులైన్లలో లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించుకోవాలని కోరారు.నీటి ట్యాంకులు నిండిన వెంటనే మోటార్లు నిలిపివేయాలని, నీరు పొంగి వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీటిని వాహనాలు కడగడానికి, ఇంటి ఆవరణలు శుభ్రం చేయడానికి, రోడ్లు తడపడానికి ఉపయోగించరాదన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. అలాగే ఇంటి అవసరాలకు వినియోగించిన నీటిని సాధ్యమైనంత వరకు పునర్వినియోగం చేసుకోవాలని, నీటిని నిల్వ చేసే ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బోర్లు, మున్సిపల్ నీటి వనరుల నుంచి నీటిని అనవసరంగా వృథా చేయరాదని, మున్సిపల్ పైపులైన్లకు అక్రమ కనెక్షన్లు ఏర్పాటు చేయవద్దని హెచ్చరించారు. పైపులైన్ లీకేజీలు, నీటి వృథా లేదా సరఫరాకు సంబంధించిన



సమస్యలు గుర్తించిన వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు. ప్రతి నీటి బొట్టును పొదుపు చేయడం ద్వారా భవిష్యత్తులో తాగునీటి సమస్యలను నివారించవచ్చని, ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించి నీటి పొదుపునకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

బియ్యం ధరలను తక్షణమే నియంత్రించాలి

అక్రమంగా నిలువచేసిన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : బియ్యం ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ నిజామాబాద్ లో గత నెల రోజులుగా బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోవడం తో సామాన్య ప్రజలు, పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత నెల వరకు 26 కిలోల బియ్యం బస్తా ధర రూ.1200 నుంచి రూ.1600 వరకు ఉండగా ప్రస్తుతం అదే బస్తా ధర



రూ.2200 నుంచి రూ.2600 వరకు పెరిగిందన్నారు. కేవలం నెల రోజుల వ్యవధిలో ఇంత భారీగా ధరలు పెరగడం సామాన్య ప్రజలకు తీవ్ర భారంగా మారిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పటికే పెరిగిన నేపథ్యంలో బియ్యం ధరలు కూడా ఇష్టాను సారంగా పెరగడం వల్ల పేద ప్రజల జీవన పరిస్థితులు మరింత దుర్భరంగా మారుతున్నా యన్నారు. అందువల్ల నిజామాబాద్ జిల్లాలో బియ్యం ధరలను తక్షణమే నియంత్రించాల న్నారు. ప్రభుత్వం హెచ్ఎంటీ రకం బియ్యాన్ని కిలో రూ.66 చొప్పున అందించాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఆ నిర్ణయాన్ని నిజామాబాద్ జిల్లాలో తక్షణమే అమలు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అదేవిధంగా బియ్యం వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించడం, నిల్వలు దాచిపెట్టి అధిక ధరలకు విక్రయించడం, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడటం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. వీటిని అడ్డుకట్ట వేయడానికి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కే.సంధ్యారాణి,?పీడీఎస్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే.గణేష్, అనిల్, నాయకులు అమూల్య,రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50 ఏండ్ల అమరత్వ స్ఫూర్తి ర్యాలీని జయప్రదం చేయండి

పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడి ఎస్ యూ) నిజామాబాద్ జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో స్థానిక బోధన్ పట్టణంలోని పీఆర్టీయూ భవన్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆర్ గౌతమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ లు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాజ మార్పుకై కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఉద్యమించాడని, పాలకవర్గ తప్పుడు విధానాలపై పోరాడిన జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ను నాటి పాలకులు ఎన్కౌంటర్ పేరిట పొట్టన పెట్టుకున్నారని,వారి స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని పి డి ఎస్ యూ నిర్మించిందని వారు పేర్కొన్నారు. నాటినుండి నేటి వరకు పాలకులు ప్రశ్నించే తత్వాన్ని తట్టుకోలేరని నాటి నుండి నేటి వరకు పాలకవర్గ తప్పులను ఎత్తి చూపిన విద్యార్థులపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో విద్య పేరిట తీవ్రమైన దోపిడీ జరుగుతున్నదని ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ తీవ్రతమైందని, ప్రభుత్వ విద్య పేదలకు అందని ద్రాక్ష లాగా మారిందని వారు పేర్కొన్నారు. స్కాలర్ షిప్, రియింబర్స్ మెంట్ రాక విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని పర్యవేక్షణ లేక విద్యావ్యవస్థ కుంటుపడుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే మూడు సంవత్సరాలు దాటిన విద్యాశాఖ మంత్రిని కేటాయించే పరిస్థితి లేదని వారు మండిపడ్డారు. విద్యార్థి ఉద్యమాల దిక్సూచి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50 ఏండ్ల అమరత్వస్ఫూర్తితో విద్యా



రంగ సమస్యలపై విద్యార్థుల హక్కులకై పోరాడాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కార్తీక్, సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా కోశాధికారి సాయినాథ్, బోధన్ డివిజన్ నాయకులు సచిన్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సాంపల్లి సామ్ చెరువు కబ్జా గురవుతోందని ఫిర్యాదు



డిచ్ పల్లి, బతుకమ్మ : డిచ్ పల్లి మండలం సాంపల్లి సామ్ చెరువు కబ్జాకు గురవుతోందని, సర్వే చేపట్టి శిఖం భూమి కాపాడాలని మండల ప్రజావాణిలో అధికారులకు సాంపల్లి, సాంపల్లి తాండ, మెలయ్య తాండ, గుడి తాండ వాసులు కొందరు ఫిర్యాదు చేశారు. చెరువును దౌర్జన్యంగా కబ్జా చేయడంతో ఆయకట్టు రైతులకు నీరు అందరి పరిస్థితి ఏర్పడుతోందన్నారు. మెంట్రాజ్ పల్లి శివారు సాంపల్లిలో 334 సర్వే నెంబరులో 42.0900 ఎకరాల్లో చెరువు విస్తీర్ణం కాగా. ఇందులో చాలా మేర కబ్జాకు గురవుతోందన్నారు. కొందరు శిఖం భూమిని ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నారని.గతంలో మిషన్ కాకతీయ పథకం క్రింద ఈ చెరువును పునరుద్ధరణ పనులు చేపట్టినప్పటికీ చుట్టూ కందకం తీయకపో వడంతో శిఖం భూమి కబ్జా పెరిగిపోతుందని పేర్కొన్నారు. చెరువు చుట్టు ఉన్న రైతుల్లో కొందరు తమ పలుకుబడితో శిఖం భూమిని యదేచ్ఛగా ఆక్రమించుకుంటున్నా గ్రామంలో ప్రశ్నించేందుకు భయపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సాంపల్లి సామ్ చెరువును రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ఉమ్మడి సర్వే చేయించి ఆక్రమణ కు గురైన శిఖం భూమిని వెలికితీసి చెరువు చుట్టూ కంచె వేయించా లని కోరారు.

ఈ-శ్రమ్ కార్డులపై అవగాహన సదస్సు



బాల్కొండ, బతుకమ్మ : బస్సాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం అసంఘటిత కార్మికులకు ఈ-శ్రమ్ కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ నవీన్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పని చేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఈ-శ్రమ్ కార్డు నమోదు చేసుకోవాలని??దీని ద్వారా రూ. 2 లక్షల ప్రమాద భీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా పొందే అవకాశం కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ టి.వంశీ, కారోబరి, వార్డు సభ్యులతో పాటు మహిళలు, పెద్దలు,యువకులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

నాటు బాంబు పేలుడు బాధితులకు పరామర్శ

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన



బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలోని దుబ్బ ప్రాంతంలో ఆదివారం ప్రమాదవశాత్తు నాటు బాంబు పేలి తీవ్రంగా గాయపడిన బాధితులను మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, మాజీ ఎంపీపీ మొహమ్మద్ ఏజాజ్, 17వ వార్డు మాజీ కౌన్సిలర్ మొహమ్మద్ రఫీక్ సోమవారం ఏరియా ఆస్పత్రిలో పరామర్శించారు.ఈ సందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులతో మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అదేవిధంగా తీవ్ర గాయాలతో నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రితో పాటు హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న మిగతా బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సంబంధిత వైద్యులతో మాట్లాడి ఆదేశించినట్లు నాయకులు తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇందూర్, బతుకమ్మ : 33/11 కేవీ రైతు బజార్ ఇందూర్ సబ్‌స్టేషన్?లైను కొరకు టవర్స్ బిగించే క్రమంలో వినాయక్ నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ గాయత్రి నగర్ ఫీడరు లో మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ ఓపీ టౌన్ 3 వినోద్ ఏడీఈ ఒక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని వినాయక్ నగర్ పాత పోలీస్ స్టేషన్ ఏరియా,రామ్ రాజ్ కాటన్,ఓల్డ్ హౌసింగ్ బోర్డ్,శంకర్ ప్లైవుడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. కావున పై ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, ముందస్తు ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరారు.

రిసోనెన్స్ కోచింగ్ సెంటర్ తక్షణమే సీజ్ చేయాలి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :
ఎలాంటి అనుమతులు లేకుండా జూనియర్ కాలేజీల పేరుతో 2027-28 విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అడ్మిషన్ ప్రక్రియ టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్న రీజోనెన్స్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో టీఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా డిఈవోకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రిసోనెన్స్ కోచింగ్ సెంటర్ పేరు తో సుభాష్ నగర్ లోని ఒక భవనం లో నడుపుతున్నారని, రిసోనెన్స్ కోచింగ్ సెంటర్ కు నిజామాబాద్ డిఈవో ఎలాంటి అనుమతి ఇవ్వలేదని చెప్పారని అన్నారు. కావున తక్షణమే అనుమతి లేకుండా ఐఐటి, జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్ పేరు తో నడుస్తున్నా రీసోనెన్స్ ఆ రూమ్ ని సీజ్ చేయాలని అదేవిధంగా అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్లు నడపకూడదని అలాంటి వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని డిఈవో కి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే కేవలం ఫీజుల కోసం తప్పుడు ప్రచారాలు చేస్తూ అనుమతులు లేకుండా మోసం చేయడం దారుణమని పర్మిషన్ లేకుండా జూనియర్ కాలేజీ అడ్మిషన్లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిఐఈవోకి కూడా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

పోలీసు ప్రజావాణికి 37 ఫిర్యాదులు



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసు ప్రజావాణి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలియజేశారు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 109 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి తో పాటు, సీ.ఎం ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీదారులకు వారి వినతులపై చేపట్టిన చర్యల గురించి సహేతుక వివరణలతో లిఖిత పూర్వకంగా సమాచారం తెలియజేయాలని, వివరాలను వెంటదివెంట ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రైతులకు సరిపడ విత్తనాలు అందించాలి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :
ఎల్ నినో నేపథ్యంలో వరికి బదులు ఆరు తడి పంటల వైపు రైతులు వెళ్లాలని చెప్తున్నా ప్రభుత్వం వాటి విత్తనాలు సరిపడ రైతులకు అందించాలని ఎఐకెఎంఎస్?జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. సోమవారం ఏఐకేఎంఎస్ నిజామాబాద్ డివిజన్ కార్యవర్గ సమావేశం సాయినగర్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన భూమయ్య మాట్లాడుతూ ఆరుతడి పంటలైన పొద్దుతిరుగుడు, మొక్కజొన్న, జొన్న మినుములు, పెసర్లు ఆవాలు, కుసుమలు తదితర పంటలకు విత్తనాలను తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా ఎస్సీ ఎస్టీ రైతులకు ఉచితంగా మిగతా రైతులకు 80 శాతం సబ్సిడీతో అందించాలని వారన్నారు. విత్తనాలు ఇవ్వడమే కాకుండా ఈ పంటలకు మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఖరీఫ్ రుణాల వడ్డీ మాఫీ చేసి రుణాలను రీ షెడ్యూల్ చేయాలని వరన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకుగాను ఏఈ, ఏవోలు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి వారికి సలహాలు సూచనలు ఇస్తూ వారిని ప్రోత్సహించాలని వారు కోరారు. జిల్లాలలో కరువు మండలాలుగా ప్రకటించిన 18 మండలాలలోని రైతులకు కరువు నివారణ చర్యలు చేపట్టాలని పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఎకరాకు 25 వేల రూపాయలు అందించాలని ఉపాధి కూలీల పని దినాలు విస్తరించి 200 రోజుల పనులు కల్పించి రోజుకు రోజు కూలి 700 రూపాయలు చెల్లించాలని వారు కోరారు. కరువులో రైతులను, ప్రజలను ఆదుకోవడానికి గానూ రేషన్ షాపులో ఒక్కొక్కరికి 6 కిలోల బియ్యానికి బదులు 10 కిలోలు అందించి, నిత్యవసర సరుకులైన పప్పులు, మంచి నూనె, చింతపండు, కారం తదితర 12 రకాల వస్తువులను అందించాలని వారు కోరారు. పశుగ్రాస నివారణకు గాను గడ్డి విత్తనాలు దానాలను 80 శాతం సబ్సిడీపై రైతులకు అందించి పాడి పశువులు గొర్రె?మేక రైతులను ఆదుకోవాలని వారి కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి దేశెట్టి సాయరెడ్డి, డివిజన్ కార్యదర్శి దేవదత్ బన్సీ, అగ్గు చిన్నయ్య, గంగాధర్, రాపని గంగాధర్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరకు బియ్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు

బృందాలతో విస్తృత తనిఖీలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

ప్రభుత్వ నిర్దేశిత ధరలకు బియ్యం విక్రయాల అవుట్ లెట్ ను ప్రారంభించిన కలెక్టర్





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : అధిక ధరలకు బియ్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరలకు మించి అమ్మకాలు జరుపకూడదని సూచించారు. ఈ నిబంధనలను పాటించకుండా ప్రజలపై ధరల భారం మోపే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు లోబడి బియ్యం విక్రయాలు జరిపేందు కు వీలుగా గజానన్ రైస్ మిల్ ఇండస్ట్రీ వారు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ గంజ్ కమాన్ గోశాల రోడ్ కు ఆనుకుని ప్రజల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. బీ.పీ.టీ, హెచ్.ఎం.టీ తదితర రకాల బియ్యంను ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే మరికొంత తక్కువ ధరకే విక్రయాలు జరిపేలా ముందుకు రావడం పట్ల కలెక్టర్ గజానన్ ఇండస్ట్రీస్ యాజమాన్యాన్ని అభినందించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు ప్రభుత్వం కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన జరిపేందుకు వీలుగా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని సూచించారు. నిర్ణీత ధరల కంటే అధిక రేట్లకు విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ వెల్లడించారు. కాగా, 26 కిలోల బరువుతో కూడిన ప్రీమియం క్వాలిటీ బీ.పీ.టీ స్టీమ్ రైస్ బ్యాగ్ ను రూ.1510 లకు, హెచ్.ఎం.టీ రకం బియ్యం బస్తా రూ. 2030 చొప్పున అవుట్ లెట్ ద్వారా విక్రయాలు జరుపుతామని గజానన్ ఇండస్ట్రీస్ నిర్వాహకులు హితెన్ భిమాని తెలిపారు. ఆధార్ కార్డును పరిశీలిస్తూ ఒక కుటుంబానికి నెలకు 26 కిలోలతో కూడిన ఒక బియ్యం బస్తా మాత్రమే విక్రయించేలా ఏర్పాట్లు చేశామని, దీనివల్ల ఏకమొత్తంలో కొనుగోళ్లకు ఆస్కారం లేకుండా అందరికీ నిర్ణీత ధరకు బియ్యం అందాలనే సదుద్దేశ్యంతో ఆధార్ కార్డు విధానాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమల్ కిషోర్, ప్రియాన్ భీమాని, రవీష్ తదితరులు పాల్గొన్నారు.

దాహార్తి సమస్య తలెత్తకుండా ముందస్తుగానే పకడ్బందీ చర్యలు





కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : జిల్లాలో ఎక్కడ కూడా వేసవిలో దాహార్తి సమస్య తలెత్తకుండా ముందస్తుగానే పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నా మని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం పలు కీలక అంశాలపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రానున్న వేసవి సీజన్లో ప్రతి నివాస ప్రాంతానికి ప్రజల అవసరాలకు సరిపడేలా రక్షిత మంచినీరు సరఫరా అయ్యే విధంగా అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. తాగునీటి సరఫరా తీరుతెన్నులను క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పర్యవేక్షించా లని, ఎక్కడైనా దాహార్తి సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నట్లుగా గమనిస్తే, సంబంధిత ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని అందించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. అవసరమైన ప్రాంతాలలో వ్యవసాయ బోరుబావులను అద్దెకు తీసుకునేందుకు వీలుగా గుర్తించాలని, మంచినీటి ట్యాంక్ లు, పైప్ లైన్ వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని ఆదేశించారు. నీటి వృధాకు ఆస్కారం లేకుండా, అందుబాటులో ఉన్న నీటి వనరులు పూర్తిస్థాయిలో సద్వినియోగం అయ్యేలా మండల ప్రత్యేక అధికారులు దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. ఇదిలాఉండగా, ఆయా పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాల మెరుగుదల పనులు, భవిత కేంద్రాల నిర్మాణాలు తదితర వాటి పనులలో వేగం పెంచాలని కలెక్టర్ ఇంగినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోపు పనులు పూర్తయ్యేలా ఎం.ఎస్.ఓలు, విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా ఆయా శాఖలకు సంబంధించి హైకోర్టు కేసుల విషయంలో కౌంటర్లను సకాలంలో ఫైల్ చేయాలని, ఈ కేసుల విషయంలో చేపట్టిన చర్యలను వివరిస్తూ వెంటదివెంట తనకు నివేదికలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన వారికి లబ్ధి చేకూరేలా చూడాలని, ఫిర్యాదులకు అవకాశం లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. ఇళ్ళ మంజూరీలో, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, విజిలెన్స్ విచారణ జరిపిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు, సవరణలు/మార్పులు, తొలగింపుల కొరకు ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు. ఓటరు జాబితా నుండి తొలగించిన ప్రతి ఓటరును, తొలగించడానికి గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని, స్పెషల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీ.సీలో పాల్గొన్న సందర్భంగా అదనపు కలెక్టర్ రాజాగౌడ్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భుజంగరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

అంగన్వాడి బియ్యాన్ని పట్టుకున్న గ్రామస్తులు





పిట్లం, బతుకమ్మ : పిట్లం మండలంలోని అన్నారం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న అంగన్వాడి బియ్యాన్ని గ్రామస్తులు పట్టుకున్నారు. పిల్లల అందించాల్సిన బియ్యాన్ని అంగన్వాడి కేంద్ర నిర్వాహకురాలు తన భర్తతో అక్రమంగా తరలించే ప్రయత్నం చేసింది. దీనిని గమనించిన గ్రామస్తులు అతని పట్టుకొని అతని వద్ద నుండి పాల ప్యాకెట్లను, బియ్యాన్ని స్వాధీన పరుచుకుని అంగన్వాడి కేంద్రానికి తాళం వేశారు. ఉన్నతాధికారుల వచ్చేంత వరకు తాళం తీసేది లేదని అందులో ఎంతవరకు అవినీతి జరిగిందో తెలిసే గానీ అంగన్వాడి నిర్వహణ కొనసాగించాలని అన్నారం గ్రామస్తులు డిమాండ్ చేశారు. దీని విషయమై గ్రామ సర్పంచ్ ఉన్నతాధికారులతో మాట్లాడి మంగళవారం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించాలని అలాగే రికార్డుల వివరాలు తమకు తెలియపరచాలని గ్రామ సర్పంచ్ స్వప్న దస్త గౌడ్ ఉన్నతాధికారులకు సూచించారు. దీని విషయమై ఉన్నతాధికారులకు ఫోన్లో సంప్రదించగా విచారణ చేపట్టి సదరు నిర్వాహకురాలు పై చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకే పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత



ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





గోదావరిఖని, బతుకమ్మ:పట్టణ ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం ను దృష్టిలో ఉంచుకొని, వాతావరణ పరిరక్షణకే పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. సోమవారం రామగుండం నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా పవర్ హౌస్ కాలనీలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు, ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసేందుకు, చిన్నారులు ఆటలాడుకునేందుకు పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు .రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి , డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య , సింగరేణి ఆర్ జి. 1జి. ఎం శ్రీ లలిత్ కుమార్ , డిప్యూటీ జి. ఎం ఫారెస్ట్ కరుణ , సివిల్ డిప్యూటీ జి. ఎం వరప్రసాద్ ఎస్ ఓ టూ జి. ఎం చంద్రశేఖర్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా మహా పాదయాత్రలో ఎమ్మెల్యే ధన్ పాల్



హైదరాబాద్, బతుకమ్మ : హైదరాబాదులో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా సోమవారం చేపట్టిన మహా పాదయాత్రలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఆయనతో కలిసి నిజాం కళాశాల నుంచి మోజాం జాహీ మార్కెట్ వరకు నడిచారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భాగ్యనగరానికి రావడంతో తెలంగాణ బీజేపీలో ఉత్సాహం ఉరకలేతిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ఎస్ ఐఆర్ పై రాహుల్ గాంధీ అబద్దపు ప్రచారాలను తిప్పికొట్టేందుకే అమిత్ షా భాగ్యనగరానికి వచ్చేశారన్నారు.

వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక





మోర్తాడ్, బతుకమ్మ:ప్రతి క్రీడాకారుడు ప్రతిభ చూపి జాతీయస్థాయిలో రాణించాలని మోర్తాడ్ విద్యాధికారి సమ్మిరెడ్డి అన్నారు. కమ్మర్ పల్లి జోకీ 17 సంవత్సరాల లోపు బాలబాలికల వాలీబాల్ జట్లను సోమవారం ఎంపిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపికలను ప్రారంభించారు. ఈ ఎంపికలకు మోర్తాడ్, ఏర్గట్ల ,కమ్మర్పల్లి మండలాల క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఎంపికలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి గీత కాన్వెంట్ హై స్కూల్ నందిపేట్ లో జరిగే జిల్లాస్థాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు సాయి రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్యామ్, ఆనంద్, నచ్చయ్య, లత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన ఎస్పీ



రాజంపేట్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా రాజంపేట్ పోలీస్ స్టేషన్ ను కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర వార్షిక తనిఖీలో భాగంగా తనిఖీలు నిర్వహించారు. సోమవారం పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బంది విధులు, రోల్‌కాల్, రికార్డుల నిర్వహణపై సమగ్ర సమీక్షించారు. నేరాల నియంత్రణ, రౌడీషీటర్లు, అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని, మహిళలు,చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీస్ ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా సమర్థవంతమైన పోలీసింగ్ ధ్యేయంగా పని చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో సిఐ జగడం నరేష్, ఎస్సైలు ఉన్నారు.

కొండాపూర్ శివారులోని భూములు, చెరువు కబ్జా పై వినతి...



రుద్రూర్, బతుకమ్మ :రుద్రూర్ మండలంలోని కొండాపూర్ శివారులోని భూములు, చెరువులు కబ్జా గురించి గ్రామ సర్పంచ్ గొంటి సాయిలు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసి తహశీల్దార్ సురేందర్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. కొండాపూర్ గ్రామ శివారులోని భూములు, చెరువుల పై సర్వే నిర్వహించి, అట్టి భూములను, చెరువులను కబ్జాదారుల నుండి విముక్తి కలిగించి గ్రామానికి అప్పజెప్పాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ...



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలో మూడు నెలల లోపు ఆవులకు, దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. సోమవారం గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ చేతుల మీదుగా ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 2 నుంచి 7వ తేదీ వరకు రుద్రూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం కొనసాగనుందన్నారు. ఈ శిబిరంలో 30 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారి డా. సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సాయిరాజ్, పాషా, అటెండర్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరం పై పోలీసులు దాడులు...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని బొప్సాపూర్ రోడ్డులో గల ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం అర్ధరాత్రి పోలీసులు పేకాట స్థావరం పై దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 6,620 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.రామ్ తెలిపారు.

నూతన సొసైటీ చైర్మన్‌కు ఘన సన్మానం.



పిట్లం,బతుకమ్మ : పిఎసిఎస్ చైర్మన్ గా ఎన్నికైన ధర్మారెడ్డి రామి రెడ్డి గారిని కామారెడ్డి జిల్లా బీసీ రాజ్యాధికార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చిల్లరికి సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన రామ్ రెడ్డిని సోమవారం నాడు జిల్లా బి సి రాజ్యాధికార సమితి అధ్యక్షులు కుమ్మరి యాదగిరి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిల్లరగి సొసైటీని అన్ని రకాలుగా ముందుకు తీసుకుపోయే బాధ్యత చైర్మన్ము ఉన్నదని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టాలు జరగకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఇంచార్జ్ అశోక్ రాజ్, మేకల శ్రీనివాస్ యాదవ్, పండరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు

17వ వార్డులో పర్యటించిన విద్యుత్ శాఖ అధికారులు.

వోల్టేజ్ సమస్యకు పరిష్కారం చూపుతాం : ఎఈ సంతోష్ కుమార్.



బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో కొన్నేళ్లుగా కరెంట్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. సోమవారం విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సంతోష్ కుమార్ తన సిబ్బందితో కలిసి 17వ వార్డులో పర్యటించి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యను పరిశీలించిన అధికారులు, సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేం దుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న వార్డు ప్రజలకు ఉపశమనం కలిగించేలా చర్యలు చేపట్టాలని స్థానిక కౌన్సిలర్ అబ్దుల్ లయాక్, కాంగ్రెస్ కో-ఆప్షన్ సభ్యుడు మజ్జు అధికారులను కోరారు.

శెట్పల్లి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం



మోర్తాడ్ బతుకమ్మ: మోర్తాడ్ మండలం శెట్పల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ సౌజన్యంతో రైతులకి ఆర్ పి ల్ ఆధారిత శిక్షణ లో నూనె గింజల సాగుని ప్రోత్సహించడం, తక్కువ నీటితో చిరుధాన్యాల సాగుని విస్తరించడం పైన రైతులకు అవగాహన కార్యక్రమం సోమ వారం నిర్వహించారు.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచా లకులు (ఆత్మా)భీంగల్ రాధికా మండల వ్యవసాయ అధికారి హరీష్ ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని, జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజల వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచిం చారు.అలాగే ఉద్యానవన అధికారి రాజగౌడ్ ఆయిల్‌పామ్ సాగు ప్రా ముఖ్యతను, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు మరియు ప్రోత్సాహ కా లను వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చిరుధాన్యాల సాగు ప్రాముఖ్యతను కూడా రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ్, మహేష్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పీఎంశ్రీ జడ్పిహెచ్ ఎస్ స్కూల్‌ను విజిట్ చేసిన డిస్ట్రిక్ట్ మానిటరింగ్ కమిటీ



భీమ్ గల్, బతుకమ్మ :పట్టణ కేంద్రంలోని పీఎంశ్రీ జడ్పిహెచ్ ఎస్ హైస్కూల్ ను డిస్ట్రిక్ట్ మానిటరింగ్ కమిటీ సోమవారం విజిట్ చేసింది. ఇందులో భాగంగా కమిటీ మెంబర్లు స్కూల్ లోని లైబ్రరీ, సైన్స్ లాబ్, కంప్యూటర్ లాబ్ లను పరిశీలించారు. అనంతరం స్కూల్ లో రెగ్యులర్ గా నిర్వహిస్తున్న మిడ్డే మీల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మానిటరింగ్ కమిటీ మెంబెర్స్ చిన్నయ్య, విశ్వనాథ్, రమేష్, అశోక్, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ స్వామి, ఉపాధ్యాయులు లింబాద్రి,రఘువాసు, వాసుదేవ్, రాజ్ కుమార్, శివ కుమార్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గౌరారం ఉమ్మడి గ్రామంలో భూ భారతి రీ సర్వే ప్రారంభం..

బిభూభారతిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

బిఏడిఈ శ్రీనివాసులు

ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండ లంలోని గౌరారం ఉమ్మడి రెవెన్యూ పరిధిలోని వివిధ గ్రామాలలో భూభారతి రీ సర్వే ను ప్రారంభించడం జరిగిందని నిజామాబాద్ ఏ డి ఈ శ్రీనివాసులు సోమవారం తెలిపారు, ప్రతి ఒక్కరు భూ సమస్య ఉన్నవారు భూభారతి సర్వేలో పేర్లు నమోదు చేసుకొని భూ సమస్యను నమోదు చేసుకోవాలని సూచించారు, కోదారం



ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో జి కే తండా, గౌరారం, గౌరారం తాండ, లింగాపూర్ తదితర గ్రామాలలో భూ సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాల న్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి భూ సమస్యలు లేకుండా భూభారతి కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టడం జరిగిందని ఇంద ల్వాయి తాసిల్దార్ బాలయ్య వెల్లడించారు ప్రతి ఒక్కరు భూ భారతి రీ సర్వేను ఉపయో గించుకోవాలని ఆయన రైతులను కోరారు, ఈ కార్యక్రమంలో గౌరారం గ్రామ సర్పంచ్ గజ్జల హేమలత, జేకే తండా సర్పంచ్ శిరీష మహిపాల్ నాయక్, ఉప సర్పంచ్ రజిత సుధీర్, కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి, కరుణాకర్, తాసిల్దార్ బాలయ్య, జిపిఓలు, ఆర్ ఐ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

ఇందల్వాయి ప్రజావాణిలో 8 ఫిర్యాదులు

ఇందల్వాయి, బతుకమ్మ: ఇందల్వాయి మండలంలోని వివిధ గ్రామాల నుండి సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 8 ఫిర్యాదులు రావడం జరిగిందని ఎంపీ ఓ శ్రీనివాస్ తెలిపారు, ఈ మేరకు ఆయా ఫిర్యాదులను వివిధ శాఖలకు పంపించడం జరిగిందని ఆయన వెల్లడించారు, ఫిర్యాదుదార్ల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు, విద్యుత్ శాఖకు చెందిన ఒక ఫిర్యాదు రాగా, రెవిన్యూ శాఖకు చెందిన రెండు ఫిర్యాదులు ప్రజావాణి రావడం జరిగిందని ఆయన వివరించారు, ఎస్ హెచ్ ఓ కు 1, ఎంపీ ఓ కు మూడు ఫిర్యాదు రావడం జరిగింది అన్నారు, నీటి పారుదల శాఖకు చెందిన ఒక ఫిర్యాదు రాగా ఆయా ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని ఎంపీ ఓ శ్రీనివాస్ స్పష్టం చేశారు, అతి త్వరలోనే ప్రజలు అందించిన ఫిర్యాదులను పరిష్కారం చేస్తామని ఆయన వివరించారు



తాగి వాహనాలు నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష

బిఎస్సై భూక్య సుమలత



ఇందల్వాయి,బతుకమ్మ :ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులను సోమవారం నిజాంబాద్ లోని స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు సోమవారం హాజరు పరచగా ఇద్దరు వ్యక్తులకు న్యాయమూర్తి బాలరాజు ఇద్దరికీ ఒక రోజు జైలు శిక్ష విధించడం జరిగిందని ఇందల్వాయి ఎస్ఐ సుమలత వెల్లడించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిరికొండ మండలంలోని రామడుగు గ్రామానికి చెందిన సురేష్ తండ్రి పేరు నరసయ్య తోపాటు ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన బోయ శ్రీనివాస్ తండ్రి గంగా రం లకు ఒకరోజు సాధారణ జైలు శిక్ష విధించడం జరిగిందని ఆమె వివరిం చారు, తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జైలు జీవితం గడపక తప్పదని ఆమె హెచ్చరించారు, మద్యం సేవించి వాహ నాలు నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం మానుకోవాలని హెచ్చరించారు,

విద్యుత్ పోల్స్ మంజూరు చేసిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు

బట్టపూర్ సర్పంచ్,ఉప సర్పంచ్

ఏర్పట్ల,బతుకమ్మ:బట్టపూర్ గ్రామం లోని స్మశానవాటిక వద్ద నూతన విద్యుత్ లైన్,పోల్స్ మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి బట్టాపూర్ గ్రామ సర్పంచ్ భూషణ్ వేణి ప్రవీణ్ యాదక్,ఉపసర్పంచ్ మూడ్ దయానంద్,వార్డు సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామ శివారులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్మశాన వాటిక వద్ద విద్యుత్ సౌకర్యం లేక నీటి ఏర్పడి ఉండేదని,నీటి తీవ్రత ను నివారించడానికి పలు మార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి లో దరఖాస్తు లు చేసుకోగా తమ గ్రామానికి సంబంధిత జిల్లా,మండల అధికారులు,క్షేత్ర స్థాయిలో సందర్శించి గ్రామ స్మశాన వాటిక వద్దకు విద్యుత్ లైన్, పోల్స్ మంజూరు చేసారని సర్పంచ్,ఉపసర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు,యువకులు జిల్లా కలెక్టర్ కు, సంబందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మొబైల్ ఫోన్ల రికవరీలో కామారెడ్డి పోలీసుల అరుదైన ఘనత!

రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం

కామారెడ్డి, బతుకమ్మ : రాష్ట్రంలో పోలీస్ కమిషనరేట్లు మినహా జిల్లాల వారీ గా మొబైల్ ఫోన్ల రికవరీలో కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం సాధించిందని కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. గత 45 రోజుల్లోనే రూ.42.24 లక్షల విలువైన 264 ఫోన్లను ప్రత్యేక బృందం రికవరీ చేసింది. ఈ ఏడాది ఇప్పటివరకు రూ.2.23 కోట్ల విలువైన 1,397 ఫోన్ల స్వాధీనం చేసుకోగా సీఈఐఆర్ ద్వారా ఇప్పటివరకు రూ.9.08 కోట్ల విలువైన 5,678 ఫోన్ల గుర్తింపు, బాధితులకు అప్పగించారు. ప్రజల ఆస్తికి భరోసా.. సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసుల నిరంతర సేవ చేస్తున్నారన్నారు. రికవరీ వివరాలకు: 8712686114 సంప్రదించాలన్నారు.





ఆంగ్ల సాహిత్యంలో డాక్టరేట్ సాధించిన బాధవత్ సంతోష్



భీమ్ గల్, బతుకమ్మ :ఉన్నత విద్యను అభ్యసించాలనే తపన, పరిశోధన రంగంలో పట్టు సాధించాలనే దృక్పథం మారుమూల గ్రామానికి చెందిన ఓ గిరిజన యువకున్ని డాక్టరేట్ సాధించేందుకు దొహదం చేసింది. మండలంలోని సికింద్రాపూర్ గ్రామ తండాకు చెందిన భాధవత్ సంతోష్ అనే యువకుడు భారత స్వాతంత్ర్య కాలంలో సాహిత్యం యొక్క ప్రభావం అనే అంశం పై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా సాధించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని ఝున్ ఝున్ లోని వీస్ జె జే టీ యు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డాక్టర్. అన్సు శర్మ మార్గదర్శంలో తన పరిశోధనను పూర్తి చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో సాహిత్యం ప్రజల్లో జాతీయ భావాలను, దేశభక్తిని, స్వాతంత్ర్య కాంక్షను పెంపొందించడంలో పోషించిన పాత్రను తన పరిశోధనలో అధ్యయనం చేశారు. ఈ అంశంపై పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పట్టాను ఆయన అందుకున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందినప్పటికీ ఉన్నత విద్యపై ఆసక్తి, నిరంతర కృషితో సంతోష్ ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. మారుమూల గ్రామాల నుంచి వచ్చి విద్యా, పరిశోధన రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనుకునే యువతకు ఆయన విజయం స్ఫూర్తిగా నిలువనున్నాడు. డాక్టర్.సంతోష్ సాధించిన ఈ విద్యా విజయంపై సికంద్రపూర్ గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో విద్యా, పరిశోధన రంగాల్లో మరిన్ని విజయాలు సాధించి, ఉన్నత స్థాయిలో సమాజానికి సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.

అటవీ భూముల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లాలోని అటవీ భూములు, వన్యప్రాణుల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తో కలిసి అటవీ భూములు, వన్యప్రాణుల సంరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం, వన్య ప్రాణుల సంరక్షణ ఇతర అంశాల స్థితిగతులు, చట్టాల అమలు తీరు గురించి జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ వివరించారు. సిరికొండ ప్రాంతంలో భూ ఆక్రమణలు ఒకింత ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అటవీ విస్తీర్ణం తగ్గకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడ కూడా అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా పక్కాగా సరిహద్దులు ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దు సమస్య నెలకొని ఉన్న ప్రాంతాల్లో అటవీ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తూ, జాయింట్ సర్వే ద్వారా రికార్డులు పక్కాగా పరిశీలిస్తూ సరిహద్దులను నిర్ధారించాలని అన్నారు. ఆర్ ఓ ఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన జరపాలన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, అటవీ పరిరక్షణ చట్టాలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. అటవీ భూములు, వన్య ప్రాణుల



సంరక్షణకు పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆటల్లో గెలుపోటములు సహజం..

క్రీడా స్ఫూర్తితోనే ముందుకు సాగాలి

యువత వ్యసనాలకు బానిస కాకుండా మైదానాల వైపు అడుగులేయాలి

బషీరాబాద్ జడ్పీ పాఠశాల అభివృద్ధికి దాత దయానంద్ రెడ్డి రూ.5 లక్షల భారీ విరాళం

బషీరాబాద్‌లో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల



కమ్మర్ పల్లి, బతుకమ్మ : నేటి ఆధునిక కాలంలో చిన్నారులు, యువత స్మార్ట్‌ఫోన్ల స్క్రీన్లకు,చెడు అలవాట్లకు బానిసలు కాకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఎదిగేందుకు రోజుకు కనీసం ఒక గంట పాటు క్రీడా మైదానాలకు పంపాలని బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి తల్లిదండ్రు లకు విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల పరిధిలోని బషీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన 70వ అండర్ -14, అండర్ - 17 బాలబాలికల) మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్)క్రీడా పోటీలను సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి వారిని అభినందించారు. మార్చ్ ఫాస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన పాఠశాలకు జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు చదువు,విజ్ఞానం ఎంత కీలకమో,వారి శారీరక దృఢత్వం, మానసిక స్థిరత్వానికి ఆటలు కూడా అంతే ప్రధానమని స్పష్టం చేశారు. నియోజక వర్గంలో క్రీడా సంస్కృతిని విస్తరింపజేయాలన్నదే తన ఆకాంక్ష అని, అందువల్లే నియోజకవర్గ వ్యాప్తంగా క్రీడా పోటీల నిర్వహణను నిరంతరం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం చదువులకే పరిమితం చేయకుండా, స్థానిక పాఠశాల మైదానాలకు పంపి వారికి ఇష్టమైన ఆటలను ఆడుకునేలా స్వేచ్ఛనివ్వాలని సూచించారు. నియోజకవర్గంలో స్కూల్ గేమ్స్ టోర్నమెంట్లు అంగరంగ వైభవంగా జరుగుతుండ టం వెనుక వ్యాయామ ఉపాధ్యాయుల (పీఈటీల) శ్రమ వెలకట్టలేనిదని ఎమ్మెల్యే కొనియాడారు. సొంత ఇంటి శుభకార్యంలా భావించి, ఎలాంటి అదనపు లబ్ధి ఆశించకుండా రాత్రీపగలు శ్రమించి ఏర్పాట్లు చేస్తున్న పీఈటీలకు, ప్రధానోపాధ్యా యులకు,ఉపాధ్యాయ బృందాలకు ఆయన చేతులెత్తి నమస్కరిస్తూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రీడా సంబరాల విజయవంతమైన క్రెడిట్ అంతా పీఈటీలకే దక్కుతుందన్నారు.విద్యాసంస్థల బలోపేతానికి దాతలు ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొంటూ, తన వియ్యంకుడు దయానంద్ రెడ్డి సేవాగుణాన్ని ఎమ్మెల్యే కొనియాడారు. బషీరాబాద్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కం ప్యూటర్లు, డెస్క్ బెంచీల ఏర్పాటు కోసం దయా నంద్ రెడ్డి రూ. 5 లక్షల ఆర్థిక సహా యాన్ని అందించినట్లు ఎమ్మెల్యే అధికారికంగా వెల్లడిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఇలాంటి సహాయ సహకారాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ మూడు రోజుల క్రీడా పోటీలకు మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుంచి తరలివచ్చిన సుమారు వెయ్యి మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయుల కు అవసరమైన నిత్యావసర సరుకులు, వంట ఖర్చులను సొంత నిధులతో సమకూర్చి, వరుసగా రెండో ఏడాది కూడా ఉచిత భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన స్థానిక దాత ఔదార్యాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అలాగే బషీరాబాద్‌లో పండుగ వాతావరణంలో పోటీలను విజయవంతం చేస్తున్న 400 మంది గ్రామ యువతకు, గ్రామ అభివృద్ధి కమిటీ, స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రజాప్రతినిధు లకు,నిర్వ హణ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, అధికారులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భీమ్ గల్ అర్బన్ స్థాయి వాలీబాల్ జట్ల ఎంపిక

నందిపేట్ జిల్లా స్థాయి పోటీలకు

12 మంది బాలురు, 12 మంది బాలికల ఎంపిక



భీమ్ గల్, బతుకమ్మ : భీమ్ గల్ అర్బన్ స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలురు, బాలికల వాలీబాల్ జట్ల ఎంపిక ప్రక్రియను సోమవారం స్థానిక కృషి హైస్కూల్ లో నిర్వహించారు. ఈ ఎంపిక పోటీల్లో భీమ్ గల్ అర్బన్ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 12 మంది బాలురు, 12 మంది బాలికలను తుది జట్లకు ఎంపిక చేసినట్లు భీమ్ గల్ అర్బన్ ఇన్‌చార్జి సెక్రటరీ సదమస్తుల రమణ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు మంగళవారం నందిపేట్‌లో జరగనున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి స్వామి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా కోటాను సద్వినియోగం చేసుకోవాలని, చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. నిరంతర వ్యాయామం ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని క్రీడాకారులకు సూచిస్తూ, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కృషి హైస్కూల్ కరస్పాండెంట్ అజిత్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్, లింగం, అభిషేక్, రాకేష్, ప్రశాంత్, సుమన్, గంగాధర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ ఇన్సూరెన్సును సద్వినియోగం చేసుకోవాలి

కోశాధికారి నాగార్జున్



ఇందల్వాయి నవంబర్ 2 బతుకమ్మ నిజాంబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న తాపీ మేస్త్రి కూలీలందరూ లేబర్ ఇన్సూరెన్స్ ను వాడుకోవాలని ఇందల్వాయి మండ ల తాపీ మేస్త్రి సంఘం కోశాధికారి పీట్ల నాగార్జున్, పిట్ల రామకృష్ణ పిలుపునిచ్చారు, ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, ప్రతి ఒక్కరు ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ ఇన్సూరెన్స్ ను వాడుకోవాలని అన్నారు, ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మరణించిన, అనారోగ్య రీత్యా మరణించిన ప్రభుత్వం పారితోషికం అందిస్తుందని అన్నారు, తక్షణమే ప్రతి ఒక్కరూ తాపీ మేస్త్రి కూలీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అందిస్తున్న లేబర్ ఇన్సూరెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, కార్యక్రమంలో కళ్యాణ్, చెన్నయ్య, వెంకటరమణ, సర్పంచ్ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు

మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన బాల్కొండ ఎమ్మెల్యే వేముల

ఏర్గట్ల,బతుకమ్మ: మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎంపీటీసీ ముక్కెర గంగ భూమన్న యాదవ్ ఇటీవల మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయం స్థానిక కార్యకర్తల ద్వారా తెలిసి మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, సోమవారం రోజున ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ ఎంపీటీసీ గంగ భూమన్న యాదవ్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇట్టి సందర్భంలో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీ అభివృద్ధికి మాజీ ఎంపీటీసీ గంగ భూమన్న యాదవ్ అందించిన సేవలను ఇట్టి సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఆయన మృతి వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణానందం,మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గుల్లే రాజేశ్వర్,ఏర్గట్ల సర్పంచ్ ఉపేందర్,ఏర్గట్ల సింగిల్ విండో అధ్యక్షుడు బర్మ చిన్న నరసయ్య,మాజీ ఎంపీటీసీ డాక్టర్ మధు,గుమ్మిర్యాల్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాయకులు క్యాతం సుభాష్ రెడ్డి, నాగులపల్లి అంజిరెడ్డి, నర్సారెడ్డి,దేవన్న,మండల నాయకులు ఏర్గట్ల మాజీ ఎంపీటీసీ సున్నపు అంజయ్య,ఏర్గట్ల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవుడు నరసయ్య,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



రోక్కెడ మోహన్,కొలిప్యాక శ్రీనివాస్, జైనుద్దీన్,పడిగెల బాలు,చిటిమల పౌలింగ్, కుశ లింబాద్రి,అట్ల పోచయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడిలో పౌష్టికాహార పై అవగాహన కార్యక్రమం



మాక్లూర్, బతుకమ్మ : మాక్లూర్ మండలంలోని చిక్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారంపై అవగాహన కార్యక్రమం సిడిపిఓ ఫాతిమా, సూపర్ వైజర్ రచన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు, చిన్న పిల్లలకు అందించే పౌష్టికాహార కార్యక్రమాలు, వాటి ద్వారా లభించే ప్రయోజనాల గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతిరోజూ అన్నం, పప్పు/సాంబార్, కూరగాయలతో కూడిన పౌష్టికాహారం అలాగే పాలు, గుడ్లు ప్రతిరోజూ ఒక ఉడికించిన గుడ్లు ఇస్తారని తెలియజేశారు. ప్రతి ఒక్కరు తల్లిపాలతో పాటు బాలామృతాన్ని కూడా పిల్లలకి అందజేయాలని సూచించారు. అనంతరం అన్నప్రాసా కార్యక్రమాన్ని సర్పంచ్ భూమన్న ఉపసర్పంచ్ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది శమంత, సుభాషిని, ఆశ వర్కర్ సువర్ణ,పంచాయతీ సెక్రెటరీ నవీన్ కారాపూర్ సాయిలు,నవీన్, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల పీడీఎస్ సన్నబియ్యం పట్టివేత

తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్న వ్యక్తిపై 6-ఏ , క్రిమినల్ కేసు నమోదు

పెద్దపల్లి ప్రతినిధి,బతుకమ్మ :అక్రమంగా నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల పీడీఎస్ సన్నబియ్యంను పట్టుకున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్ తెలిపారు. సోమవారం పౌరసరఫరాల శాఖ అధికారులు పెద్దపల్లి పట్టణంలోని సాగర్ రోడ్‌లో గల ఇంటి నంబర్ 3-3-136/ఏ /1లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రజాపం పిణీ వ్యవస్థ (పీ డీ ఎస్) ద్వారా సరఫరా చేసే సన్నబియ్యాన్ని ప్యాకేజీ బ్యాగుల్లో నింపుతున్న బజ్జూరి శంకర్, తండ్రి రాములును అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సంఘటన స్థలం లో 23 బ్యాగుల్లో ఉన్న మొత్తం 6 క్వింటాళ్ల పీడీఎస్ సన్నబియ్యాన్ని స్వాధీనం చేసుకుని, భద్రత నిమిత్తం ఎంఎల్ఎస్ పాయింట్‌కు అప్పగించా రు. పీడీఎస్ సన్నబియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తించిన అధికా రులు బజ్జూరి శంకర్‌పై 6-ఏ కేసుతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో పోచయ్య (డీ టీ సీ ఎస్), రాజిరెడ్డి (సీ ఎస్ ఐ), శ్రీనివాస్ (ఈ టీ ఎఫ్ కానిస్టేబుల్) పాల్గొన్నారు.



పేదల భూముల జోలికి వస్తే అటవీ అధికారుల ఆటలు సాగవు

60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న రైతులకు నోటీసులు ఇవ్వడం సహించేది లేదు

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలి.



ఆర్మూర్, బతుకమ్మ :పేదలు, నిరుపేద రైతులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూముల జోలికి వస్తే అటవీ అధికారుల ఆటలు సాగవని, 60 ఏళ్లుగా భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న రైతులకు నోటీసులు జారీ చేయడాన్ని సహించబోమని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) రాష్ట్ర అధ్యక్షులు వి . ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి బి . దేవారం హెచ్చరించారు. పేద రైతులు, వ్యవసాయ కూలీలు, నిరుపేదలకు న్యాయం చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఇల్లు నిర్మించుకోవడానికి స్థలం లేని వారికి ఇంటి స్థలాలతో పాటు ఇళ్ల నిర్మాణానికి లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ ఏఐయుకెఎస్ ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్మూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఆర్మూర్ పట్టణంలోని జంబి హనుమాన్ మందిరం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సుమారు 800 మందితో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్‌ను కలిసి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన ఆందోళనలో ప్రజలను ఉద్దేశించి ప్రభాకర్, దేవారం లు మాట్లాడుతూ గత 60 ఏళ్లుగా పేద రైతులు తమ కుటుంబాల జీవనాధారంగా భావించి సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించి అటవీ శాఖ అధికారులు నోటీసులు జారీ చేయడం దుర్మార్గమని అన్నారు. తరతరాలుగా సాగులో ఉన్న భూముల నుంచి పేద రైతులను తొలగించే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పేద రైతులను భయభ్రాంతులకు గురిచేసే విధానాలను అధికారులు మానుకోవాలని, రైతుల సాగు హక్కులకు భంగం కలిగించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి అర్హులైన రైతుల భూములను తొలగించి, దీర్ఘకాలంగా సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేదలందరికీ న్యాయం చేయాలని అన్నారు. సొంత ఇంటి స్థలం లేని నిరుపేదలకు ముందుగా ఇంటి స్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంను అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.పేదల భూములు, నివాస హక్కులు, జీవనాధారమైన వ్యవసాయ భూముల పరిరక్షణ కోసం రైతులు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజల న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు పలు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఇందులో భాగంగా 1. 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పేద రైతులకు న్యాయం చేయాలని, 2. సాగులో ఉన్న రైతులకు అటవీ శాఖ అధికారులు జారీ చేసిన నోటీసులను ఉపసంహరించుకోవాలి. 3. 22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి అర్హులైన రైతుల భూములను తొలగించాలని, 4. దీర్ఘకాలంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు మంజూరు చేయాలని, 5. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, 6. ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, 7. ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం. ఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్.రమేష్, ఏఐయుకెఎస్ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు బి.కిషన్, ప్రధానకార్యదర్శి ఆర్.దామోదర్, జిల్లా అధ్యక్షులు ఎస్.సురేష్, సీపీఐ (ఎం. ఎల్) మాస్ లైన్ మోర్తాడ్ మండల కార్యదర్శి జి.కిషన్, బీమ్ గల్ మండల కార్యదర్శి కె రాజేశ్వర్, ఏఐయుకెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్కర నడిపినర్సయ్య, యు.రాజన్న, డివిజన్ కోశాధికారి ఇ రమేష్, నాయకులు సీ.పోశన్న, టీ. గంగాధర్, పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, ఆర్మూర్ ఏరియా అధ్యక్షులు నిఖిల్, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆన్‌జాబ్ ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభం



భీమ్ గల్, బతుకమ్మ :భీమ్ గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆన్‌జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చెరుకుపల్లి జయపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తమ గ్రూపులకు సంబంధించిన పాఠ్యాంశాల ఆధారంగా క్షేత్రస్థాయిలో శిక్షణ పొందాలని సూచించారు.ఈ శిక్షణలో భాగంగా బ్యాంకింగ్ రంగం, వ్యవసాయ సహకార సంఘాలు, ఫిషరీస్ కేంద్రాలు తదితర సంస్థలను సందర్శించి ఆయా రంగాలకు సంబంధించిన ప్రత్యక్ష అనుభవాన్ని పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అధ్యాపకులు ఇచ్చిన సూచనల ప్రకారం శిక్షణను పూర్తి చేయాలని, ఆయా సంస్థల్లోని అధికారుల నుంచి సమాచారాన్ని శ్రద్ధగా తెలుసుకొని, హ్యాండ్‌బు క్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు .క్షేత్రస్థాయిలో నేర్చుకున్న అంశాలు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు, నిత్యజీవితానికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. శిక్షణతో పాటు మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు కూడా విద్యార్థులు సమర్థవం తంగా సిద్ధం కావాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కళాశాల కు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి మంచి పేరు తీసుకురా వాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఫిషరీస్ గ్రూప్ అధ్యాపకులు ఎస్. శ్రీనివాస్, అకౌంటింగ్ అండ్ ట్యాలీ అధ్యాపకులు ధన్‌పాల్ క్రాంతి కృష్ణ, ఆఫీస్ అసిస్టెంట్‌షిప్ అధ్యాపకులు శోభారాణి, ఎస్. శ్రీకాంత్ తదితర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు ఆన్‌జాబ్ ట్రైనింగ్‌పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

42 ఏళ్ల విద్యాబోధన సామాజిక సేవకు ఘన సన్మానం

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త


నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : విద్యా బోధనలతో పాటు సామాజిక సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన జిపివిఎస్ కోట గల్లి శంకర్ భవన్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రామచందర్ గైక్వాడ్ అభినందనీయుడని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, నగర మేయర్ కూరగాయల ఉమారాణి కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన ఆయనకు నవంబర్ ఒకటో తేదీన ఆదివారం పట్టణంలోని సాయి నగర్ లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ కూరగాయల ఉమారాణి, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గైని గంగారాం, సామాజిక కార్యకర్త బంగారు సాయిలు, ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి తొంట సత్యనారాయణ, పెంట అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యదేవర దానయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ 1985లో ఉపాధ్యాయుడిగా జీవితం ప్రారంభించిన రామచందర్ గైడ్ ప్రధానోపాధ్యాయుడి స్థాయికి చేరి 42?సంవత్సరాల పాటు విద్యారంగానికి సేవలందించి ఎంతోమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడం గొప్ప విషయమని అన్నారు. తాను పనిచేసిన ప్రతిచోట విద్యార్థుల నమోదు ఇక్కడపై ప్రత్యేక దృష్టి పెట్టి బచ్చన్ బచావో ఉద్యమం ద్వారా బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించి వారికి విద్యా బోధన అందించడంలో ఎనలేని కృషి చేయడం ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తెచ్చి పెట్టారని అన్నారు. ఆయన పని చేసిన ప్రతి చోట విద్యార్థులు తల్లిదండ్రుల మన్ననలు పొందారని ఉపాధ్యాయ వృత్తిలో రాకముందు జర్నలిస్టుగా పనిచేసే సమాజం పట్ల లోతైన అధ్యయనం చేసిన వ్యక్తి అని పేద బడుగు వర్గాల పిల్లల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఉత్తమ ఉపాధ్యాయుడని కొనియాడారు. మేయర్ కూరగాయలు ఉమారాణి మాట్లాడుతూ విద్య బోధనతో పాటు సామాజిక సేవలు అందించే వ్యక్తులు అరుదుగా ఉంటారని అందరినీ కలుపుకునిపోయి నాణ్యమైన విద్యను అందించడం ప్రశంసనీయమని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని మేయర్ ఆకాంక్షించారు. అంతకుముందు ఉద్యోగ విరమణ పొందుతున్న రామచందర్ గైక్వాడ్ దంపతులను ఎమ్మెల్యే మేయర్ తో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పూర్వ విద్యార్థులు, వివిధ పాఠశాలలో తనతో పని చేసిన ఉపాధ్యాయ బృందం, దళిత కళ్యాణ్ సమితి, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఘనంగా సన్మానించారు.

ఎన్ హెచ్‌ఆర్ఏసీసీసీఐ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీరామ్ వెంకటేష్ నియామకం



భిక్కనూరు, బతుకమ్మ : ఎన్ హెచ్‌ఆర్ఏసీసీసీఐ ఫౌండేషన్ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షుడిగా శ్రీరామ్ వెంకటేష్ సోమవారం నియమి తులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమాజంలో మానవ హక్కుల పరిర క్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎక్కడ అన్యా యం జరిగినా వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రజల హక్కుల పరిరక్షణకు, సమాజ శ్రేయస్సుకు తన వంతు సహకారం అందిస్తానని శ్రీరామ్ వెంకటేష్ తెలిపారు.

ముందస్తు జాగ్రత్తే కిడ్నీలకు రక్ష



వెబ్ డెస్క్ , బతుకమ్మభారతదేశంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి (క్రానిక్ కిడ్నీ డిసీజ్-సీకేడీ) ప్రజారోగ్యానికి ఒక ముఖ్యమైన సవాలుగా మారుతున్నది. మధుమేహం,అధిక రక్తపోటు, ఊబకాయం, అనారోగ్యకరమైన జీవనశైలి లాంటి కారణాలతో కిడ్నీల పనితీరు దెబ్బతినే ప్రమాదం పెరుగుతున్నది. ముఖ్యంగా వ్యాధి ప్రారంభ దశల్లో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడం వల్ల చాలా మంది ఆలస్యంగా వైద్యులను సంప్రదిస్తున్నారు. వ్యాధిని ముందుగానే గుర్తించి, తగిన చికిత్స తీసుకుంటే కిడ్నీల పని తీరు మరింత క్షీణించకుండా నియంత్రించే అవకాశం ఉంటుంది.మూత్రపిండాల నిర్మాణం లేదా పనితీరులో అసాధారణ మార్పులు కనీసం మూడు నెలల పాటు కొనసాగితే దానిని దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి (సీకేడీ)గా పరిగణిస్తారు. రక్తంలోని వ్యర్థ పదార్థాలను తొలగించడం, శరీరంలో నీరులవణాల సమతుల్యతను కాపాడటం, రక్తపోటు నియంత్రణలో సహకరించడం, ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరమైన ప్రక్రియల్లో భాగస్వామ్యం కావడం వంటి కీలక విధులను కిడ్నీలు నిర్వహిస్తాయి. కిడ్నీల పనితీరు తగినప్పుడు శరీరంలో వ్యర్థ పదార్థాలు పేరుకుపోవడంతోపాటు రక్తహీనత, ఎముకల సమస్యలు, గుండె సంబంధిత సమస్యలు తలెత్తవచ్చు. వ్యాధి ముదిరిన దశల్లో డయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడి అవసరమయ్యే పరిస్థితి ఏర్పడవచ్చు.